

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 13 మే 2024 9 పేజీలు


# నేడే పోలింగ్



## పోలింగ్ కోసం సర్వం సిద్ధం..

- ఈవిఎంలతో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్
- పోలింగ్ స్టేషన్లల్లో ప్రత్యేక వసతులు ఏర్పాటు
- ఓటు హక్కు వినియోగించుకోవాలంటున్న అధికారులు
- ఓటు వేయడానికి గుర్తింపు కార్డు తప్పనిసరి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంటు నాలుగవ విడుత ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో నేడు పోలింగ్ జరగనుంది. ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఎండల తీవ్రత దృష్ట్యా ఎన్నికల సంఘం సమయాన్ని ఒక గంట పొడిగించింది.ఎన్నికల ప్రక్రియ భాగంలో పోలింగ్ సిబ్బంది ఈవిఎంలతో జిల్లా కేంద్రం నుండి మండలాలు, గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలు సవ్యంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. 2 లో



# సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం..

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు..
- మొత్తం 2194 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- 10,200 మంది పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణ..
- వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- అడుగడుగునా నిఘా..
- 2500 పోలింగ్ సిబ్బందితో గట్టి బందోబస్తు
- పోలింగ్ కేంద్రాలకు తరలిన ఈవీఎంలు
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం 2194 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయా కేంద్రాలన్నింటికీ ఆదివారం (మిగతా 2లో)

## పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

**సూర్య, వేములవాడ**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు.



## భక్తులతో కిటకిటలాడిన రాజన్నాలయం

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి,తలనీలాలు సమర్పించుకునేవారు సమర్పించుకొని, స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె (మిగతా 2లో)



# హుజురాబాద్ లో ప్రజల మద్దతు ఎవరికో....!?

**సూర్య, హుజురాబాద్:**

కరీంనగర్ పార్లమెంట్ కు సోమవారం జరగనున్న సాధారణ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజల మద్దతు ఎవరికో అని రాజకీయ నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా హుజురాబాద్ నియోజకవర్గంనకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం మిగతా నియోజకవర్గాల ఫలితాలకు విభిన్నంగా ఉంటుంది. అందువల్ల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేస్తున్న ప్రతి రాజకీయ పార్టీ హుజురాబాద్ లో ప్రజలు ముఖ్యంగా మహిళల మద్దతు వారికి




ఇస్తారోనని ఆలోచిస్తుంటారు. హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,50,429 మంది ఉండగా, పురుషులు 1,21,809 మంది, మహిళలు 1,28,613 మంది, ఇతరులు ఏడుగురు ఉన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉండగా హుజురాబాద్ మండలంలో పురుషులు 31,239 మంది, మహిళలు 33,423 మంది, ఇతరులతో కలిపి 64,666 మంది ఉన్నారు. మండలంలో పురుషులు 20,757 మంది, మహిళలు 21,756 మంది, ఇతరులతో కలిపి 42,514 మంది ఉన్నారు. జమ్మికుంట మండలంలో 30,582 మంది పురుషులు, 32,082 మంది మహిళలు, ఇతరులతో కలిపి 62,665 మంది ఉన్నారు. ఇల్లంతకుంట మండలంలో 12,820 మంది పురుషులు ఉండగా, 13,435 మంది మహిళలు, ఇతరులతో కలిపి 26,256 మంది ఉన్నారు. ప్రస్తుతం హన్మకొండ జిల్లాలో ఉన్న కమలాపూర్ మండలంలో పురుషులు 26,411, మహిళలు 27,917, మొత్తం 54,328 మంది ఉన్నారు. మొత్తం నియోజకవర్గంలో పురుషుల సంఖ్య కన్నా మహిళల ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండడం విశేషం. కాగా విపరీతమైన ఎండలు ఉన్న నేపథ్యంలో సోమవారం జరిగే ఎన్నికల్లో ఎంతమంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారో చూడాల్సి ఉంది.



## పూర్వ విద్యార్థికి సహ విద్యార్థుల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

తొగురుమామిడికుంట కు చెందిన సహ పూర్వ విద్యార్థి స్వామి అనారోగ్యంతో బాధ పడుతున్నాడని తెలిసి పూర్వ విద్యార్థులు అందరు కలిసి రూ : 56,362 విరాళం స్వామి కుటుంబ సభ్యుల సమక్షంలో అందచేశారు. ఈ సందర్బంగా ఆపద సమయంలో తాము ఉన్నామంటూ అండగా నిలిచిన సహ విద్యార్థులకు స్వామి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, కౌన్సిలర్ కొట్టె అశోక్, మిత్రులు సాంబారి శ్రీనివాస్, పచ్చునూరి తిరుపతి, తాటిపెల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 36 మాడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**జగిత్యాల**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో 36 మాడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 13 న జరుగనున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లాల్లోని మూడు శాసన సభ నియోజక వర్గంలో 15 మహిళా పోలింగ్ కేంద్రాలను, 15 తీమాటిక్ పోలింగ్ కేంద్రాలను, మూడు పిడబ్ల్యూడి పోలింగ్ కేంద్రాలను, మూడు యూత్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ఉన్న పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా హుజురాబాద్, తిమ్మాపూర్, సైదాపూర్ మండలం వెన్నంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల,



చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ జిల్లా పరిషత్ పాఠశాల, కరీంనగర్ గణేష్ నగర్ లో గల ఓయాసిస్ స్కూల్, త్రీ టౌన్ పరిధిలోని కార?నాగడ్డ లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలతో పాటు పలు ఇతర పోలింగ్ కేంద్రాలను ఆదివారం సాయంత్రం ప్రత్యక్షంగా పరిశీలించారు.విధుల్లో ఉన్న సిబ్బందిని ఎన్నిక ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద సమస్యలు ఉన్నట్లయితే దృష్టికి తీసుకురావాలన్నారు. ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే అందుబాటులో



వుండే సమీప అధికారులకు తెలియచేయాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద గుమిగూడుట ఎటువంటి అవాంఛానీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు.



## శాంతి యుతంగా ఓటు వేయాలి....

### - పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు..

**సూర్య చిగురు మామిడి....**

చిగురుమామిడి మండలం లోని 17 గ్రామాలల్లో శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల బందోబస్తు ఇంచార్జ్ బిల్ల కోటేశ్వరరావు తెలిపారు, మండలంలోని 17 గ్రామాలలో 40 పోలింగ్ బూతులను స్థానిక ఎస్సై బండి రాజేష్ తో కలిసి పరిశీలించారు.పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ మండలంలో 70 మంది పోలీస్ సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి వారు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉన్నందున పోలింగ్ స్టేషన్ వద్ద గుమ్మి కూడి ఉండరాదని అన్నారు. గ్రామాల్లో గుంపులు గుంపులుగా తిరగరాదని, నిబంధనలు ఎవరు అతిక్రమించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో మద్యం,డబ్బులు పంపిణీ చేపడితే, పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడకుండా సక్రమంగా ఓటు వినియోగించుకోవాలని ఓటర్ లకు సిఐ బిల్లా కోటేశ్వరరావు తెలిపారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

### - గ్రామాలకు తరలిన ఈవీఎం లు, సిబ్బంది - ప్రశాంత పోలింగ్ కోసం కట్టు దిట్టమైన బందోబస్తు

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గంలో సోమవారం జరిగే పోలింగ్ కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 305 పోలింగ్ స్టేషన్లకు ఆదివారం సాయంత్రం లోగా ఈవీఎం లు చేరేటట్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. హుజురాబాద్ మండలంలో 79 పోలింగ్ స్టేషన్లు, వీణవంక మండలంలో 55 పోలింగ్ స్టేషన్లు, జమ్మికుంట మండలంలో 77 పోలింగ్ స్టేషన్లు, ఇల్లంతకుంట మండలంలో 29 పోలీస్ స్టేషన్లు, కమలాపూర్ మండలంలో 65 పోలింగ్ స్టేషన్ లు ఉండగా, నియోజకవర్గం మొత్తం 305 పోలింగ్ స్టేషన్లు కలవు. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ కు ఒక పివో, ఒక ఏపీవో, ఇద్దరు ఓపివో లు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారు. మొత్తం నియోజకవర్గంలో 1525 మంది సిబ్బంది ఎన్నికల కోసం విధులు నిర్వహిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి ఆర్డీవో రమేష్ బాబు తెలిపారు. కాగా నియోజకవర్గాన్ని 30 సెక్టోరల్ గా విభజించి 30 సెక్టోరల్ ఆఫీసర్లను నియమించినట్లు ఆయన తెలిపారు. 15 మంది రూట్ ఆఫీసర్లు ఉండగా ముగ్గురు ఈసీఐఎల్ టెక్నీషియన్లు, 14 మంది ఏఎల్ఎంటిఎస్ లు ఉండగా, వీరికి తోడు ఐదు మండలాలకు చెందిన తహశీల్దార్లు, ఎంపీడీవోలు, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ ఎమ్మార్వోలు, సిడిపిఓ తో పాటు సూపర్ వైజర్లు, ఇతర సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. 305 పోలింగ్ స్టేషన్లకు ఈవీఎం లను తరలించడానికి పాఠశాల బస్సులను మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సమకూర్చినట్లు ఆయన తెలిపారు. 500 మంది పోలీస్ సిబ్బందిని శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖను నియమించినట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద 24 గంటల పాటు పోలింగ్ కు అవసరమైన పనులు నిర్వహించడానికి సిబ్బంది ఉన్నట్లు ఆయన తెలిపారు. కొంత మంది ఉపాధ్యాయులను ఎక్స్ట్రా గా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఉంచినట్లు ఆయన తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం నుండి పోలింగ్ స్టేషన్ కు సంబంధించిన



అధికారులు తమ ఈవీఎం బాక్సులతో పాటు ఇతర సామాగ్రిని పాఠశాల బస్సుల్లో తీసుకొని రాత్రి లోగా ఆయా పోలింగ్ స్టేషన్ లో చేరుకుంటారని అన్నారు. ఉదయం నుండి పోలింగ్ జరగడానికి అన్ని ఏర్పాట్లను ప్రొసీడింగ్ ఆఫీసర్ చూస్తారని ఆయన తెలిపారు.

**పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత.....**

హుజురాబాద్ నియోజకవర్గంలోని 305 పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ తెలిపారు. ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలీసులకు ఆయన పలు సూచనలు, సలహాలు అందజేశారు. పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు తమ విధిని సక్రమంగా చేయాలని ఆయన అన్నారు.







# నేడు నాలుగో దశ పోలింగ్





- పోలింగ్‌కు సర్వం సిద్ధం...
- పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది..
- సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసుల డేగ కన్ను...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్నాయి. భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో సోమవారం నాలుగో విడతలో లోక్సభ ఎన్నికలు జరగనున్నాయి.నాలుగో విడతలో పది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 96 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలోని 17 స్థానాలకు సోమవారం పోలింగ్ జరగనుంది పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరగబోయే ఎన్నికకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు అధికారులు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో 1850 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు అధికారులు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగిరి జెఎన్టియు, ఎన్టీపీసీ టిటిఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో అధికార యంత్రాంగం ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని ఆదివారం పోలింగ్ సిబ్బందికి అందజేశారు. ఎన్నికల సిబ్బందికి కేటాయించిన ప్రత్యేక వాహనాల ద్వారా పోలింగ్ బూతులకు సామాగ్రితో తరలి వెళ్లారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లలో 15,96,430 మంది ఓటర్లు ఉన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో 20021 సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను 38 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించారు అధికారులు. ఈ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు పెద్దపల్లి కలెక్టర్ ముజామిల్ ఖాన్ తెలిపారు. ఈ పార్లమెంట్ స్థానానికి సంబంధించి పెద్దపెల్లి జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి.

రామగుండం అసెంబ్లీ డిగ్మెంట్ లో 260పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలు, మంథని అసెంబ్లీకి 290 పోలింగ్ కేంద్రాలకు 339 బృందాలు, పెద్దపల్లి అసెంబ్లీ లో 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలను కేటాయించారు. 221 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించారు. ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పార్లమెంట్ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ముజమిన్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ లు పరిశీలించారు. రిజర్వ్ పోలింగ్ సామాగ్రి సెక్టర్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని సెక్టర్ అధికారులు పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలతో తప్పకుండా పాటించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పోలింగ్ నాలుగు గంటలకే ముగియనుంది. ఆ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలు, పార మిలిటరీ బలగాలు, స్థానిక పోలీసులు డేగ కన్నుతో పహారా కాస్తున్నారు.

# పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సూచించారు. ఆదివారం రామగిరి మండలంలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, రామగుండంలోని ఎన్టిపిసి టిటిఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మీడియాతో మాట్లాడుతూ రామగుండం అసెంబ్లీ



సెగ్మెంటులో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 260 పోలింగ్ కేంద్రాలలో సజావుగా పోలింగ్ జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న 1850 పోలింగ్ కేంద్రాల వద్ద మే -13న పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సహాయ రిటర్నింగ్ అధికారులు జే.అరుణ శ్రీ, హనుమా నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఎఫెక్ట్...

**- జనాలు లేక రోడ్లన్ని నిర్మానుషం..**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ నిర్మానుషంగా మారినాయి . పార్లమెంట్ ఎన్నికల తో పాటు ఆదివారం ఎండ తీవ్రతం ఉండడంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రజల రహదారులు జనాలు లేక బోసిపోయినాయి. కానీ బస్సులలో ప్రైవేట్ వాహనాలలో ఇతర ప్రాంతాల నుంచి వివిధ గ్రామాలకు పోవడానికి వ్యాపారస్తులు ప్రభుత్వ ఉద్యోగులు విద్యార్థులు ఎన్నికల్లో ఓటు వేయడానికి సొంత గ్రామాలకు తరలిపోతున్నారు





. కానీ ప్రధాన చౌరస్తాలలో త్రాగునీటి కోసం ఇతర వస్తువులు సామాన్లు కొనుక్కోవడానికి చూస్తే పట్టణంలోని అన్ని దుకాణాలు వ్యాపార సంస్థలు మూసి ఉన్నాయి. ఎన్నికల్లో ఎంత శాతం పోలింగ్ అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం మండల ఇన్చా ర్జ్, సీఐ సీహెచ్. రాజ మౌళి గౌడ్ పరిశీలించా రు. అన్ని గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలు సేకరించారు. అన్ని సౌకర్యాలు ఉన్నాయా! లేవా! అని తనిఖీ చేశారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య పోలింగ్ నడిచేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారని అన్నారు.

## మచ్చుపేటలో గడ్డివాము దగ్ధం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని ఎనిమిది ఎకరాల పశు గ్రాసం ప్రమాదవశాత్తు దగ్ధమైనది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మచ్చ పేట గ్రామానికి చెందిన బక్కతట్ల రాములు యాదవ్ కు చెందిన ఎనిమిది ఎకరాల పశు గ్రాసము గడ్డి కట్టలు ప్రమాదవశాత్తు కాలినట్లు తెలిపారు. గడ్డి కట్టలకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో చూసిన స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించగా గోదావరిఖని ఫైరింజన్ వచ్చి మంటలు ఆర్పడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఊరికి దగ్గరలో ఉండడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురైనారు. దాదాపు 30 వేల వరకు నష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు. వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలని సిగరెట్లు, బీడీలు త్రాగేవారు ఎక్కడపడితే అక్కడ వాటిని ఆర్పకుండా పడవేయరాదని ఫైరింజన్ వాళ్ళు సూచించారు.

## బీరయ్య పట్నాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలో మే 15 బుధవారం రోజున ప్రారంభం అయ్యే కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన అయ్యాల బీరయ్య అక్క మహంకాళి బోనాలు, పట్నాలకు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంను చొప్పదండి పట్టణ కురుమ కులస్తులు, యువజన సంఘ సభ్యులుతో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీరప్ప పట్నాలకు ఆహ్వానించడం ఆనందంగా ఉందని, హాజరు అవుతానని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కెవైసిఎస్ జిల్లా కార్యదర్శి రాజన్నల తిరుపతి, కురుమ యువజన సంఘము అధ్యక్షులు జిట్టా కుమార్,ఉపాధ్యక్షులు నిట్టు మునేష్, రాజన్నల రాజు,జగన్,కురుమ సంఘ మెంబెర్స్ గోస్కుల కొమురవెల్లి, పెద్ది శంకర్, నిట్టు శ్రీనివాస్, ఒగ్గు లింగయ్య, లచ్చయ్య,పాల్గొన్నారు.

## ఓటు వేయాలంటే....!! ఈ రుజువులు ఉండాలి

**సూర్య, హుజురాబాద్**

పార్లమెంట్ కు సోమవారం జరిగే సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ఓటర్ వద్ద ఓటు స్లిప్పు తో పాటు 13 రకాలలో ఏదో ఒకటి ఆధారం ఉండాలని హుజురాబాద్ ఏఆర్వో విజయ్ కుమార్ తెలిపారు. ఓటు వేసేందుకు మీ యొక్క పోలీస్ స్టేషన్ కు వెళ్లే సమయంలో వీటిలో ఏదైనా ఒక దానిని తీసుకెళ్లాల్సి ఉంటుందని ఆయన అన్నారు. వాటిలో ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఎన్ఆర్ఆజీఎస్ జాబ్ కార్డు, ఫోటోతో ఉన్న పోస్ట్ ఆఫీస్/బ్యాంక్ పాస్ బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్ పోర్ట్, ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డులలో ఒకటిని పోలింగ్ బూత్ లోని ప్రిసైడింగ్ అధికారికి చూపించాలని ఆయన తెలిపారు.

# ఈవీఎంలను భద్రంగా తీసుకెళ్లాలి..

**-పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకోండి..**

**- వాహనాలకు జీపీఎస్ అనుసంధానం..**

**- ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను భద్రంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఆదివారం కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాలకు సంబంధించి, మానకొండూర్ కు సంబంధించి కరీంనగర్లోని పాలిటెక్నిక్ కళాశాలలో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే హుజురాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను వివరాలకు తెలుసుకున్నారు. కూలర్లు, విద్యుత్తు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 13న పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్ తీసుకొని అప్రమత్తంగా వెళ్లాలని సూచించారు. అదేవిధంగా మెటీరియల్ అంతా ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని తెలిపారు. అన్ని సక్రమంగా చూసుకోవాలని, ఏది మర్చిపోవద్దని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పనిచేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతయుతంగా పనిచేయాలని చెప్పారు. ఎలాంటి తప్పుదాలకు ఆస్కారం ఇవ్వ వద్దని, సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానం చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేవిధంగా జాగ్రత్తగా కరీంనగర్ లోని స్ట్రాంగ్ రూములకు తరలించాలని పేర్కొన్నారు. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అలాగే ఈవీఎంలను పరిశీలించి సిబ్బందితోనూ మాట్లాడారు. పోలింగ్ కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. కరీంనగర్ లోని పాలిటెక్నిక్ కళాశాలలో మానకొండూర్ నియోజకవర్గ ఈవీఎంల డిస్ట్రి బ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ తో పాటు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీల కులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అమిత్ కటారియా, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను అడ్డుకునే వారేరీ..?

**- నోటీసులతోనే సరిపెడుతున్న అధికారులు**

**- పట్టించుకునే వారు కరువు**

**సూర్య మెట్‌పల్లి**



అడ్డుకునే వారు లేక పోవడంతో అక్రమ నిర్మాణాలు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో అక్రమ సెల్లార్లు అదనపు అంతస్తుల నిర్మాణాలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. మెట్‌పల్లి పట్టణంలో విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏన్ఫోర్స్ మెంట్ బృందం పత్తా లేకుండా పోయాయని స్థానికులు మండిపడుతున్నారు. అనుమతులు, సెట్ బ్యాక్ లేని, అదనపు అంతస్తుల నిర్మాణాలకు రూ. లక్షల్లో అక్రమ నిర్మాణదారుల నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కృష్ణ వేణి ట్యాలెంట్ స్కూల్ రోడ్ లో ఒక వ్యక్తి ఎటువంటి ఇంటి పర్మిషన్ లేకుండా పాత బిల్డింగ్ పై నిర్మాణం, మరో వ్యక్తి అదే గల్లీలో వెల్లుల్ల రోడ్డుకు అతి దగ్గరలో సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేపడుతున్న, బ్రూక్లిన్ గ్రామర్ స్కూల్ వెనుక ఓ మేస్త్రి సెట్ బ్యాక్ లేకుండా మూడు భావనల నిర్మాణం చేపడుతున్న, వెంకట్రావుపేట్ లో ఓ వ్యక్తి పాత బిల్డింగ్ పై పర్మిషన్ లేకుండా మరో నిర్మాణం, పట్టణంలోని ఓ మజీద్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తులతో పాటు సెట్ బ్యాక్ లేకుండా డ్రైనేజ్ ను ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది సెల్లర్ అదనపు అంతస్తుల నిర్మాణాలకు రూపాయలు లక్షలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అక్రమ నిర్మాణదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతూ వారికి వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణ వేణి ట్యాలెంట్ స్కూల్ వద్ద చేపడుతున్న నిర్మాణంలో ఓ కౌన్సిలర్ కుమారుడు అంత తానే చూసుకుంటానని పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకొని నిర్మాణానికి అండగా నిలుస్తున్నాడని జోరుగా చర్చ జరుగుతుంది. అక్రమ నిర్మాణలపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయని తాము ఏమి చేయలేకపోతున్నామని చెబుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ఇకనైనా ఆర్డిఓ స్థాయి అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.









**కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య సోమవారం నిర్వహించే లోక్సభ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను చేసింది అధికార యంత్రాంగం. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని ఆదివారం అధికారులు పోలింగ్ సిబ్బందికి అందజేశారు. ప్రత్యేక వాహనాల ద్వారా పోలింగ్ సామాగ్రితో బూతులకు తరలి వెళ్లారు సిబ్బంది.**

**- సూర్య ఫోటోగ్రాఫర్, పెద్దపల్లి**

# ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- సమస్యాత్మక కేంద్రాల్లో భారీ బందోబస్తు.**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలో జరిగే లోక్ సభ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాయికల్ ఎన్నికల అధికారి, తహసిల్దార్ ఎమ్ఎ ఖయ్యూం, రాయిక ల్ ఎస్సై అజయ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల అధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 32 గ్రామాలకు గాను, ఏడు సెక్షన్ల పరిధిలో 60 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని,ఎన్నికల నిర్వహణ కోసం 248 మంది సిబ్బందిని కేటాయించామని ఆయన తెలిపారు.ఒక్కో పోలింగ్ కేంద్రానికి 4 గురు సిబ్బంది చొప్పున కేటాయించి ఈవీఎంలను అందజేశామని, అలాగే ఈవీఎంలు సాంకేతికపరంగా సమస్య వచ్చినట్లయితే, అదనంగా మరో రెండు ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు.ఇట్టి అదనపు ఈవి ఏం లు అధికారులు పరిశీలించిన తర్వాత ఎన్నికల్లో ఉపయోగించడం జరుగుతుందన్నారు.అలాగే రాయికల్ మండలం లోని అల్లి పూర్ గ్రామంలో 50 వ పోలింగ్ కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా,సింగరావు పేట్ గ్రామంలో గల 55వ పోలింగ్ కేంద్రాన్ని మహిళా పోలింగ్ కేంద్రం గా తీర్చిదిద్ది నట్లు ఆయన తెలిపారు.రాయికల్ మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా రాయికల్ పట్టణంతోపాటు,అల్లీపూర్ గ్రామాన్ని గుర్తించి,భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు రాయికల్ ఎస్సై అజయ్ గౌడ్ తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ప్రజలు నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ తెలిపారు. ఇట్టి సమస్య ఆత్మక గ్రామాలుగా జనాభా ప్రాతిపదికన గుర్తించడం జరిగినదని దీనికి అనుగుణంగా అదనంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు ఇట్టి ఎన్నికల్లో మొత్తం పోలీస్ సిబ్బందితోపాటు వివిధ శాఖల భద్రత సిబ్బంది 95 మంది రక్షణ చర్యలు చేపట్టనున్నారని,అదేవిధంగా మండల వ్యాప్తంగా ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ తో కలిసి మొత్తం సిబ్బంది ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రక్షణ చర్యలు చేపట్టనున్నారని ఎస్ఐ తెలిపారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య జమ్మికుంట**



కొత్తపల్లి జమ్మికుంట కు చెందిన కల్లెపల్లి వెంకట రత్నం( 45 ) ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు రైలు ఢీ కొట్టి మృతి చెందాడు టైల్స్ షాప్ వ్యాపారం చేసుకుంటున్న వెంకటరత్నం జమ్మికుంట రైల్వేస్టేషన్ రెండవ ప్లాట్ ఫారం కి దగ్గరలో ఇంటికీ వెళ్ళడానికి రైలు పట్టాలు దాటే క్రమములో ప్రమాద వశాత్తుగా రైలు ఢీ కొట్టి మృతి చెందాడు మృతునికి భార్య సుకన్య ఇద్దరు పిల్లలు ఉన్నారు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జీ తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## అవినీతి అక్రమాలను అరికట్టడానికి ఓటే ఆయుధం

**- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**- కవి,రచయిత డా.చెమన్ సింగ్**

**సూర్య జూలపల్లి**



సమాజంలో పేరుకుపోయిన అవినీతి, అక్రమాలను అరికట్టడానికి ఓటును ఆయుధంగా మలుచుకోవాలని ప్రముఖ కవి, రచయిత డా.చెమన్ సింగ్ అన్నారు. ఆదివారం ఆయన సూర్య పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఓటుకు నోటు వద్దు, నిజాయతీగా ఓటేద్దాం, నికార్సైన నాయకు ఎన్నుకుందామంటూ ఓటు యొక్క విలువపై అవగాహన కల్పించారు. రాజకీయ నాయకుల ప్రలోభాలలోపడి నోటుకు ఓటును అమ్ముకోవడంతో అభివృద్ధిలో వెనకబడిపోవడం ఖాయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడచినా నేటికీ అభివృద్ధికి దూరంలో ఉన్నామని, పేదలు నిరుపేదలుగానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా కూడుకు, గూడుకు కష్టాలు పడాల్సిరావడం విచారకరమన్నారు. కొద్దిపాటి నగదు, మందు బాటిల్ కోసం మీ ఆత్మగౌరవాన్ని భవిష్యత్తును అమ్ముకోవద్దన్నారు. సమాజం అభివృద్ధి పథంలో నడవాలంటే ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకొని నిజాయతీ గల నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన జూలపల్లి మండలం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండల వాసిగా ప్రజలను చైతన్యం చేయడం నా బాధ్యతగా భావించి భావితరాలకు అభివృద్ధి బాటలు వేయాలని ప్రజలను కోరుతూ కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకుని సరైన నేతను ఎన్నుకోవాలని సూచించారు.

# మనం వేసే ఓటే మన భవిష్యత్తు

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

**సూర్య వేములవాడ టౌన్**

ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరూ తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలి. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటు హక్కు పవిత్రమైనది. పరిపాలన విధానానికి ఆయుధం లాంటిది. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యానికి దిక్సూచి ఓటు వినియోగించుకోవడం ప్రధాన కర్తవ్యం. దానికి సార్ధకత ఉంటుంది. అందుకే ఎవరు ఓటు అనే విలువైన ఆయుధాన్ని నోటుకు అమ్ముకోవద్దు. మనం వేసే ఓటుతోనే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైన ఆయుధం. ప్రజల చేత ఏర్పాటు చేయబడి ప్రజల పరిపాలన విధానాల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యం. మనది సర్వ స్వతంత్ర దేశం. లౌకిక సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామిక మని మన రాజ్యాంగంలో మనమే చెప్పుకున్నాం. సమాజంలో అంతర్భాగం కాకుండా ఏ వ్యక్తి విడిగా మనుగడ సాగించుకోను లేడు. అందుకే అందరి కోసం ఒక్కడు నిలిచి ఒక్కని కోసం అందరూ కలిసి ప్రజాస్వామ్య మనుగడ కాపాడుకోవడానికి ఓటు హక్కు ఒక్కటే మార్గం. ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రనే మార్చేస్తాయి. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తున్న అధికార యంత్రాంగం సమర్థులైన పాలకులను ఎన్నుకునే అవకాశాన్ని సైతం కల్పించింది. అందుకే ఓటును దుర్వినియోగం



చేయకుండా దానికున్న ప్రాధాన్యతను తెలుసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. ఎన్నికల్లో తమకు నచ్చిన అవినీతి రహిత పాలన అందించే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే హక్కు ఈ ఓటు ద్వారానే సాధ్యపడుతుంది. ప్రజాస్వామ్య విలువలు ఉన్న సమాజం ప్రజా సంక్షేమానికి నాంది. ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడికి ఈ ఓటు ఎంతో కీలకం. ఎక్కడైనా, ఏ నోట విన్న అంతట రాజకీయాల గురించి చర్చ. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో ఆ ప్రజాప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా రాజకీయ తంతుగా భావిస్తున్నారు. దేశం అభివృద్ధి చెందాలి మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటు ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వార్ధ రాజకీయం కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు. ఎన్నికల్లో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. ఓటు కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. నోటుకు నోరేళ్ల బెట్టుకొని ఓటు వేసి నోరు మెదపలేని పరిస్థితుల్లో కృంగిపోతున్నారు. నోటు అనే నాణ్యాన్ని ప్రజలకు పంచి బలహీనపరిచి గెలుపును పటిష్టం చేసుకుంటున్నారు. కొన్ని పార్టీలు నోటుని నినాదంగా ఏర్పరచుకొని ఓటుని వాళ్ళకి అనుగుణంగా మార్చుకునే స్థితిలో కొంతమంది ప్రజాప్రతినిధులు మన ప్రజాస్వామ్యంలో ఉన్నారు. నోటుకు ఓటు వేసి ప్రశ్నించే హక్కుని కోల్పోతున్నాం. డబ్బుకు అమ్ముడుపోయి అవి నీతి, కుళ్ళు రాజకీయాలను ప్రజలను తప్పుడు దారిలోకి తీసుకొని పోతున్నారు. రాజకీయ ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే సాంఘిక, ఆర్థిక, సమానత్వాన్ని సాధించాలంటే మన జీవితాంతం తలరాతను మార్చేది ఎన్నికలు. మనం వేసే ఓటుతోనే నవ సమాజం నిర్మితమవుతుంది. మనం వేసే ఓటే మన భవిష్యత్తు. రాబోయే తరాల మనుగడ నిర్ణయిస్తాయి. రాజకీయ నాయకుల తలరాతల్ని మార్చే ఆయుధం ఓటు. అందరూ ఓటు వేసినప్పుడే రాజ్యాంగం కల్పించిన హక్కుకు సార్ధకత లభిస్తుంది.

## సామాగ్రితో ఎన్నికల విధులకు తరలివెళ్లిన సిబ్బంది

### -అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ సెగ్మెంట్ పరిధిలోని పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది ఆదివారం పోలింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఎలాంటి అవకతవకలు జరుగకుండా అధికార యంత్రాంగం సంబంధిత సామగ్రిని బాధ్యులకు అప్పగిస్తూ వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని తరలించారు.

## పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**సూర్య రుద్రంగి**



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నేడు రుద్రంగి మండలంలో జరుగునున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల అధికారి తెలిపారు. వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండలం కేంద్రంతో పాటు మానాల, గిరిజనతండా గ్రామాల్లో మొత్తం 19237 మంది ఓటర్లు ఉన్నారని, 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బందితో పాటు అదనంగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.



## ఘనంగా ముగిసిన శ్రీ శ్రీ శ్రీ శంకర జయంతి ఉత్సవాలు

### - ఆలయ స్థానాచార్యులు : అప్పాల భీమాశంకర్ శర్మ

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో లోక కళ్యాణార్థం కోసం తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ శంకర జయంతి ఉత్సవాలు నాలుగు రోజులపాటు ఘనంగా జరిగాయి. వైశాఖ శుద్ధ ప్రతిపద నుండి పంచమి వరకు రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. నాలుగు రోజులపాటు శ్రీ స్వామివారికి మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,పరివార దేవతార్చనలు, వేదమంత్రాలతో నిర్వహించారు. అద్దాల మండపంలో ఆది శంకరాచార్యుల చిత్రపటాన్ని ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు, నాలుగు వేదాల ప్రవచనాలు నాలుగు రోజుల పాటు జరిగాయి. అలాగే ప్రతిరోజూ సాయంత్రం ప్రవచనాలు నిర్వహించారు. లోకానికి జ్ఞానం ప్రసాదించిన ఆదిశం కరుల కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ పిల్లాపాపలతో సుభిక్షంగా ఉండాలని ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ శర్మ ఆకాంక్షించారు.



## పిడుగు పాటుకు ఆవు మృతి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామా నికి చెందిన పూడూరి మల్లారెడ్డి అనే రైతు ఆవు ఆదివారం రోజున పిడుగుపాటుకు మృతి చెందింది మల్లారెడ్డి ఇంటి వద్ద గల పశువులపాకలో అవును కట్టి వేయగా ఉరుములు మెరుపు లతో పడిన పిడుగు కు ఆవు మృతి చెందినది అని ఆవు విలువ డెబ్బై వేల వరకు ఉంటుందని రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సమీప రైతులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేసారు పెంచిన అవు మృతి చెందడం తో రైతు రోధనలు మిన్నంటాయి

## క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి.

### - నోవా ప్రముఖ వైద్యులు రఘురామ రెడ్డి,ఎం డి.శేఖర్ రెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట**



క్రీడలు దేహ దారుడ్యాంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని కరీంనగర్ నోవా ఆసుపత్రి ప్రము ఖ వైద్యులు రఘురామ రెడ్డి, ఎండి బద్ధం శేఖర్ రెడ్డి లు అన్నారు. ఆదివారం మండలం లోని గాలిపల్లి గ్రామ శివారులో గాలిపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 20 రోజులుగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగియగా బహుమతి ప్రధానోత్సవ సమావేశానికి ముఖ్య అతిథులుగా నోవా ఆసుపత్రి ప్రముఖ వైద్యులు రఘురామ రెడ్డి, ఎం డి బద్ధం శేఖర్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలని సూచిస్తూ, సమాజ సేవకై పాటుడాలన్నారు. యువత చెడు వ్యాసనాలకు బానిస కాకుండా ఖాళీ సమయంలో ఇష్టమైన క్రిడల వైపు సమయం కేటాయించుకోని, క్రీడలు ఉపాధికి బాటలు వేస్తాయని సూచించారు.క్రీడాకారులకు ఎల్లప్పుడూ నోవా ఆసుపత్రి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా గాలిపల్లి క్రికెట్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.మొదటి బహుమతి సాధించిన జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం ప్రథమ బహుమతిగా నగదు రూ.40వేలను, ట్రోపి ని ప్రముఖ వైద్యులు రఘురామ రెడ్డి,రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం సంకెపెల్లి గ్రామ క్రీడాకారులకు ద్వితీయ బహుమతిగా నగదు రూ.20 వేలను,తాళ్లపల్లి గ్రామానికి చెందిన ఎలుక సుజాత స్మారకార్థం ఎలుక రామస్వామీ ట్రోపిని అందజేయగా గాలిపల్లి అసోసియేషన్ సభ్యులు పంపిణిచేశారు. గాలిపల్లి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సమాజాన్ని చైతన్య పరిచే దిశగా మాతృశ్రీ ఆసుపత్రి

### – ఓటు హక్కును వినియోగించుకున్న వారికి ఉచిత ఓపీ

### – మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎం. డి. డాక్టర్ : చీకోటి సంతోష్ కుమార్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో గల మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ సామాజిక స్పృహ తో, సమాజాన్ని చైతన్య పరిచే దిశగా,ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలనే సదుద్దేశ్యంతో ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న పట్టణ ప్రజలకు తమ ఆసుపత్రిలో ఈనెల 13 నుండి 20 వ తేదీ వరకు తమ వేలికి పోలింగ్ సిబ్బంది వేసిన సిరా చుక్కను చూపించిన వారికి ఉచితంగా “ఓ.పీ”చూడబడునని వెల్లడించారు.ఈ నేపథ్యంలో వేములవాడ పట్టణానికి చెందిన డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ పట్టణ ప్రజలపై మమ కారం చాటుకుంటూ తీసుకున్న నిర్ణయం పై పలువురు డాక్టర్ సంతోష్ కుమార్ ను అభినందనలు తెలిపారు.

# పోలింగ్ కు ఎలాంటి లోటుపాట్లు ఉండరాదు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, హుజూరాబాద్:(7,8,9,10)**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉండే హుజురాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ కు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, కరీంనగర్ పార్లమెంట్ ఆర్వో పమేలా సత్పతి అన్నారు. ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం ల డిస్ట్రిబ్యూషన్స్ సెంటర్ ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న 305 పోలింగ్ స్టేషన్లకు కావలసిన సిబ్బందిని పోలీసులను పంపించాలని సూచించారు. ఎన్నికల విధులకు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈవీఎం సెంటర్లలో జరుగుతున్న ఏర్పాట్లను ఆర్డీవో రమేష్ బాబు, ఏఆర్వో విజయ్ కుమార్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈవీఎంల పనితీరును మాస్టర్ ట్రైనర్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆమె సెక్టోరల్ సెంటర్లకు వెళ్లి ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. వారికి అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. ఈవీఎంలను పంపించడం, తిరిగి భద్రపరచడం ఇలాంటి విషయాలపై ఆర్డీవో, ఏఆర్వో ను అడిగి తెలుసుకున్నారు.








**సిపి సందర్శన...**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలీస్ క్యాంపును జిల్లా సిపి అభిషేక్ మహంతి సందర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ లో నియమించిన సిబ్బందిని ఇతర వివరాలను ఆయన ఏసీపీని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను అనుసరిస్తూ శాంతియుతంగా ఎన్నికలు జరిగే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని 42 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అనుసరించాల్సిన వ్యూహం గురించి ఏసిపితో చర్చించారు.

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి

**- కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**
**- పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పొడగించిన ఎన్నికల కమీషన్**
**- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు,దివ్యాంగుల కు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి**
**- ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు**
**- వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**సూర్య, వేములవాడ**

రాజన్న జిల్లాలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి వేములవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈ.వి.ఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పగించాలని,రిజర్వ్ ఈవీఎం యంత్రాలు,రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని,సెక్టార్ అధికారులు,పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మీడియాతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ మన జిల్లాలో ఉన్న 2 అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మొత్తం 547 పోలింగ్ కేంద్రాలలో 4 లక్షల 72 వేలకు పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. వేములవాడ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని త్రాగునీరు, క్యూలైన్ల వద్ద టెంట్లు, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్,ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేకంగా కూలర్ ఏర్పాటు చేశామని, పారామెడికల్ బృందాలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అందుబాటులో ఉన్నాయని, వీరికి అదనంగా మొబైల్ పారామెడికల్ బృందాలను సైతం సిద్ధం చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు మన పోలీసు అధికారుల తో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. 50% పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించామని అన్నారు. వేసవిలో ఎండల దృష్ట్యా భారత ఎన్నికల కమీషన్ పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పొడగించిందని,వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సామాగ్రి సేకరించి వాటిని కరీంనగర్ లోని ఎస్.ఆర్.ఆర్. కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములకు తరలిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని,జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని,ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ లైవ్ సెక్టర్ ఆఫీసర్ జి.పి.ఎస్ ట్రాకింగ్ వాహనాల వివరాలు పరిశీలించారు.








# బైక్ నడుపుతూ ప్రజలను ఆకట్టుకున్న మంత్రి పొన్నం

**- తేనీరు సేవిస్తూ ముచ్చటించిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే ఆది**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్ స్టాండ్ నుండి వేములవాడ రాజన్న ఆలయం వరకు వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా బైక్ నడుపుతూ వేములవాడ ప్రజలను ఆకట్టుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నడుపుతున్న బైక్ పై వెనకాల కూర్చొని ప్రజలకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభివాదం చేశారు.అనంతరం ఓ హోటల్ లో తేనీరు (చాయ్)సేవిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులతో సరదాగా ముచ్చటించారు.





# పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధులపై సూచనలు చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిరిసిల్ల బైపాస్ రోడ్డు లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేయబడిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఆదివారం సందర్శించారు.అక్కడ ఎన్నికల విధులకు హాజరయ్యేందుకు వచ్చిన పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు.ఎన్నికల రోజు నిర్వహించు విధుల గురించి కమీషనర్ పలు కీలక సూచనలు చేసారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల సామాగ్రిని, ఈవీఎంలను స్వీకరించిన తరువాత వాటికి భద్రతగా వారితో పాటు , కేటాయించబడిన పోలింగ్ లొకేషన్ , కేంద్రాన్ని తెలుసుకుని వారి వెంటే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నప్పటి నుండి ఎన్నికలు ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని సూచించారు. పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్ణయించబడినప్పటికీ పోలింగ్ రోజున ఉదయం 06 గంటలకే విధులకు హాజరై సంసిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ రోజున ఓటర్లను క్యూ పద్ధతిలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే మహిళలు , వృద్ధులతోపాటు అన్ని వర్గాల ప్రజలతో సత్ప్రవర్తనతో మెదలాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రం వద్ద శాంతి భద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి వాటిని నివారించేందుకు రూట్ ఆఫీసర్ , స్ట్రైకింగ్ ఫోర్స్ , స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులను కేటాయించామని ఆయా అధికారుల ఫోన్ నంబర్లను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని , సమస్యలు తలెత్తితే వెంటనే వారికి తెలపాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేనిదే ఎట్టిపరిస్థితుల్లో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లరాదని, వారు పిలిస్తేనే వెళ్లాలని సూచించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ ఎన్నికలు ప్రశాంతగా ముగిసేలా కృషి చేయాలన్నారు.

# వెల్లివిరుస్తున్న క్రీడా నైపుణ్యం

## - ఫలిస్తున్న సమ్మర్ క్యాంపులు

**సూర్య, హుజురాబాద్**

నేటి బాలలు సెల్ ఫోన్ కు, వీడియో గేములకు ఆకర్షితులై క్రీడలకు దూరంగా ఉన్న తరుణంలో వారిలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో తెలంగాణ హాకీ క్లబ్ సౌజన్యంతో హుజురాబాద్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే హాకీ సమ్మర్ క్యాంపు సత్ఫలితాలని స్తుంది. ఇక్కడ హాకీ నేర్చుకునే పిల్లల్లో క్రీడా నైపుణ్యం పెంపొందుతుంది. హుజురాబాద్ ప్రాంతంలో బాల, బాలికలకు హాకీ క్రీడ పట్ల విపరీతమైన ఆసక్తి ఉంది. దీనిని గమనించిన హుజురాబాద్ హాకీ క్లబ్ ప్రతి ఏడాది మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు వేసవి హాకీ శిక్షణ క్యాంపులను ఏర్పాటు చేస్తుంది. ఈ ఏడాది హుజురాబాద్ లో మే 1న ప్రారంభమైన వేసవి హాకీ శిక్షణ శిబిరంలో సుమారు 45 మంది బాలబాలికలు హాకీలో శిక్షణ పొందుతున్నారు. కొత్తగా 30 మంది పిల్లలు గత రెండు వారాలుగా ఉదయం, సాయంత్రం వేళల్లో హాకీలో కోచ్ తిరునహరి



శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందు తున్నారు. హుజురాబాద్ లో సహజంగా హాకీ క్రీడల పట్ల ఆసక్తి ఎక్కువ ఈ నేపథ్యంలో గత 12 సంవత్సరాలుగా శ్రీనివాస్ హాకీలో కొత్త క్రీడాకారులను తయారు చేస్తున్నారు. కాగా క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని ఇవ్వడం కోసం ఉదయం అరటి పండ్లను సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు అందిస్తుండగా, కోడి గుడ్లను కోచ్ శ్రీనివాస్ అందిస్తున్నారు. ఇంతేకాక వారిని చూసి మరింత మంది స్ఫూర్తి పొందాలని ఉద్దేశంతో వారికి ఉచితంగా టీ షర్టులను రవీందర్ రావు అందిస్తున్నారు. హుజురాబాద్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే ఈ వేసవి శిక్షణ శిబిరం సక్రమంగా జరగడం కోసం క్లబ్ కార్యవర్గం కృషి చేస్తుంది. ప్రతి ఏడాది హాకీ నుండి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవుతుండడంతో క్రీడా నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి పెరిగిందని చెప్పవచ్చు.



### మెలకువలను నేర్చుకున్న....

హుజురాబాద్ లో జరిగే హాకీ సమ్మర్ క్యాంపు వల్ల హాకీ క్రీడలో కోచ్ ద్వారా అనేక మెలకువలను నేర్చుకున్నానని హాకీ క్రీడాకారిణి మైటీ తెలిపింది.

## పది ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థికి ఘన సన్మానం...

**సూర్య, చిగురు మామిడి**



ఇటీవల వెలువడిన పది ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థికి ఆదివారం ఘన సన్మానించారు.చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామానికి చెందిన కొమ్మెర రిషిత రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివి పదికి పది జిపిఎ సాధించడం పట్ల లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్, ఇందుర్తి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి,రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కంది రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నిరుపేద రెడ్డి కుటుంబానికి చెందిన కొమ్మెర రిషిత పదికి పది జీపీఏ సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినందుకు అభినందిస్తూ భవిష్యత్తులో మారేంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, ఉన్నత చదువులకు సైతం రెడ్డి సంక్షేమ సంఘం తో పాటు లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర మహేందర్ రెడ్డి, గునుకుల రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ముచ్చంతల వెంకట్ రెడ్డి,గ్రామస్తులు పోతరవెని లింగం, కున సంతోష్, చెప్యాయల మురళి, కత్తి స్వామి, భరత్ యాదయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని రక్షించండి

- ఓటే మీ ఆయుధం...ప్రతి ఒక్కరూ వినియోగించుకోండి
- ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడండి
- కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు బండి సంజయ్ విజప్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలారా ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండుగ పార్లమెంట్ ఎన్నికలే. ఆ పండుగ మన ముంగిటికి వస్తోంది. డాక్టర్ బాబాసాహెబ్ రచించిన భారత రాజ్యాంగం మనందరికీ ఓటు అనే అత్యంత శక్తివంతమైన ఆయుధాన్ని అందించింది. ఈ ఓటు హక్కును వినియోగించుకుని ధర్మాన్ని కాపాడాలని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతున్నా. ముఖ్యంగా మందు, మనీసహా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా... నిజాయితీగా, నిష్పక్షపాతంగా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు క్రుషి చేస్తున్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. నేను ఓటు వేయకుంటే ఏమవుతుందిలే అనే భావనను విడనాడాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, మీరు కోరుకునే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోండి. నూటికి నూరుశాతం పోలింగ్ జరగాలనే ఎన్నికల సంఘం లక్ష్యానికి సహకరించాలని కోరారు.ఎన్నికల సంఘం అధికారులు సైతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఓటరు మహాశయులంతా ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. మందు, మనీ ఆశ చూపి ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నీరుగారుస్తున్న వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఎన్నికల సంఘం అధికారులను కోరారు.

## పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌ల స్ట్రాంగ్ రూమ్ వద్ద నిరంతర నిఘా

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- బ్యాలెట్ బాక్సుల పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ బాక్సుల స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత కోసం నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఇటీవల పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉద్యోగులు వినియోగించుకోగా, బ్యాలెట్ పత్రాలను కలెక్టరేట్లో భద్రపరిచారు. అలాగే హోమ్ ఓటింగ్ బ్యాలెట్ బాక్స్ లు సైతం భద్రపరిచారు. వాటిని రాజకీయ పార్టీల నేతల సమక్షంలో ఆదివారం రాత్రి కలెక్టరేట్ నుంచి ప్రత్యేక వాహనంలో కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల స్ట్రాంగ్ రూమ్ కు పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ అమిత్ కటారియా తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ లో బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ వద్ద 24 గంటల పాటు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అలాగే సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్ కు సిబ్బంది తాళం వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిఎం నవీన్ కుమార్, రాజకీయ పార్టీల నాయకులు సత్తినేని శ్రీనివాస్, మడుపు మోహన్, సయ్యద్ బర్కత్ అలీ, కళ్యాడపు ఆగయ్య, రాజేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఆదివారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కిసాన్ నగర్ లోని కాళికా మాత ఆలయాన్ని దర్శించుకున్నారు. అక్కడి నుండి రామ చంద్రపూర్ కాలనీలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజారుల ఆశీర్వచనం తీసుకున్న అనంతరం శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్య జయంతిని పురస్కరించుకుని అక్కడే నిర్వహిస్తున్న ఆలయం వద్ద నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అక్కడికి సమీపంలోని పెద్దమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- ఆర్ ఆర్ ఆర్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ జి..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థినీ విద్యార్థులు బాల్యం నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ జి అన్నారు.మాధవ సేవా సమితి కరీంనగర్ ఆద్వర్యంలో గత పది రోజులు గా పట్టణంలోని బాల బాలికలకు దేశభక్తి, సాంస్కృతిక విలువలు,వేద గణితం, కోలాటం ,దేశభక్తుల చరిత్ర అంశాలపై వేసవి శిక్షణ శిబిరం స్థానిక కేశవ నిలయంలో నిర్వహించారు.ఆదివారం ముగింపు సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన భానుచందర్ జి మాట్లాడుతూ జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ లక్ష్యం చేరేవరకు లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించవద్దన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉన్నతమైనవని వాటిని సదా పాటించాలనీ, .జీవితంలో అనునిత్యం ఆచరణలో ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాధవ సేవా సమితి అధ్యక్షులు హన్మ%శీ%తరావు , కార్యదర్శి గుర్రాల మహేశ్వర్ రెడ్డి , సమితి బాధ్యులు కామారపు ప్రసాద్ , నగునూరు చంద్రశేఖర్ బాల సంస్కార సాధన వర్గ నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ముగింపు సమావేశంలో పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తెలంగాణ లెక్చరర్స్ ఫోరం మద్దతు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫోరం బిజెపి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తోజు సదానంద చారి లు మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని ప్రైవేట్ నిరుద్యోగ అధ్యాపక మేధావుల సంపూర్ణ మద్దతు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు ఉంటుందన్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ నిరుద్యోగ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసి అండగా నిలిచారన్నారు. గతంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్, నేడు అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ నిరుద్యోగ ప్రైవేట్ టీచర్ల లెక్చరర్ల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని, ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదన్నారు. నిరుద్యోగ ప్రైవేటు టీచర్స్ , లెక్చరర్స్ కు అండగా నిలిచి పోరాటం చేసిన బండి సంజయ్ కి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఆయన గొలుపు కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ టీచర్స్ , లెక్చరర్స్ వ్యగిన కృషి చేస్తారని వారు ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పెద్దిరాజు సత్యనారాయణ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొంగాని రాజు, కార్యదర్శులు అశోక్, మధుకర్ నగర అధ్యక్షులు వెంకటరమణ, నాయకులు లక్ష్మణ్, సతీష్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.